# పోరాడి మజూరీలు పెంచుకున్న అల్యూమినియం కార్మికులు

**విజయనగరం, 24-5-16 :**

విజయనగరంలో వివిధ అల్యూమినియం కంపెనీలలో పనిచేస్తున్న స్పిన్నింగ్ కార్మికులు 50 మంది అల్యూమినియం స్పిన్నింగ్ & రోలింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐఎఫ్‌టియు-న్యూ అనుబంధం) నాయకత్వంలో 2-5-16 నుండి 24-5-16 వరకు (23 రోజులు) సమ్మె పోరాటంద్వారా మజూరీ (పీసురేట్లు) పెంపుదల ఒప్పందాన్ని జరిపించుకున్నారు.

గత ఒప్పందం కాలపరిమితి మార్చి 31వ తేదీతో ముగిసి పోవడానికి ముందే 9-3-2016న కార్మికులు డిమాండ్ నోటీసును యాజమాన్యాలకు అందజేసి చర్చలద్వారా పరిష్కారానికై చేసిన కృషి యాజమాన్యాల మొండివైఖరి కారణంగా విఫలం కావడంతో కార్మికులు సమ్మె బాటపట్టారు. కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి జరిగిన ప్రయత్నాలను యూనియన్ అడ్డుకుంది.

తుదకు యాజమాన్యాలు దిగిరాక తప్పలేదు. 24-5-16వ తేదీన డిప్యూటీ లేబరు కమీషనరు వద్ద యూనియన్‌కు యాజమాన్యాల మధ్య మజూరీ పెంపుదల ఒప్పందం కుదిరింది.

ఈ ఆందోళనకు అల్యూమినియం వర్కర్స్ యూనియన్ తరఫున అధ్యక్ష కార్యదర్శులు బి.శంకరరావు, రెడ్డి నారాయణరావు మరియు జి.వీరభద్రరావు, ఎన్. అప్పలనారాయణ, ఎన్. సూర్యనారాయణ, ఎం.చిన్నారావు, జి. బంగార్రాజు తదితరులు నాయకత్వం వహించారు.

oooooo

J